నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
11 జనవరి
2024
పేజీలు 12
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

## గంతలు విప్పి ఆక్రమణలు చూడండి..!



- అడ్డగోలుగా రహదారులు ఆక్రమణలు
- రహదారుల పైనే యథేచ్ఛగా వ్యాపారాలు
- నానా అవస్థలతో నరకయాతనపడుతున్న ప్రయాణికులు
- విద్యార్థుల బాధ వర్ణనాతీతం
- సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేక గగ్గోలు

గుంటూరు- మాచర్ల రహదారిపై యథేచ్ఛగా ఆక్రమణలు పెరిగిపోయాయి. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిని చూస్తూ ఉండి కూడా అధికారులు తమ కళ్ళకు కట్టిన గంతలు విప్పటం లేదు. వివిధ శాఖల అధికారులు ఈ రోడ్డు పై నిత్యం ప్రయాణిస్తూనే ఉంటారు. నరకయాతనను చవిచూస్తూ కూడా ఆక్రమణలపై నోరు మెదపడం లేదు. ప్రయాణికుల అగచాట్లు, విద్యార్థుల ఇక్కట్లు వర్ణనాతీతం. వెంగలయపాలెం సర్కిల్ వద్ద వ్యాపారుల దుకాణాలు రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి.... రోడ్ అయితే నాకేంటి... నా వ్యాపారం నాది అనే విధంగా వారి వ్యవహార శైలి ఉంది. ఎక్కడబడితే అక్కడ చిల్లర వ్యాపారుల బండ్లు రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు, పాద చారులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నారు. అక్కడున్న మార్జిన్లలో విద్యార్థులు నిలబడే అవకాశం లేదు. అడ్డగోలుగా తోపుడు బండ్లు, చిరు వ్యాపారుల బళ్ళు, రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి. రహదారికి రెండు వైపులా ఉన్న అక్రమణంలను తొలగించాలని స్థానిక ప్రజానీకం కోరుతోంది.. 2

రెండు చోట్ల ఓట్లు ఉంటే..

## క్రిమినల్ చర్యలు



వివరాలు 2లో...

- ఏపీలో 4.07 కోట్ల మంది ఓటర్లు
- 22న తుది జాబితా విడుదల
- ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు విని యోగించుకోవాలి
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజీవ్ కుమార్



అక్రమ రేషన్ దందా..

## విజిలెన్స్‌కు సవాల్

- రేషన్ దందాపై దాడులు లేవా...?
- రేషన్ అక్రమాలకు అడ్డాగా తిరువూరు...

తిరువూరు మేజర్ న్యూస్ : రేషన్ అక్రమాలకు అడ్డాగా మారిన తిరువూరు మండల కేంద్రంలో విజిలెన్స్ దాడులు జరగకపోవడంతో అక్రమ రేషన్ దందా మాఫియా డాన్ రెచ్చిపోతున్నాడు.. రేషన్ మాఫియా డాన్ అక్రమ దందా ఆగడాలు విజిలెన్స్ అధికారులకు పెను సవాలుగా మారింది. విజిలెన్స్ అధికారులు పలుమార్లు దాడులు నిర్వహించి 6 ఏ కేసులు నమోదు చేసినా ఆ డాన్ ఆగడాలకు అంతులేకుండా పోవడంతో ఈ సమస్య విజిలెన్స్ అధికారులకు తలనొప్పిగా మారి గుదిబండ లాగా తయారైంది. రేషన్ అక్రమ దందా కు తిరువూరు మండల కేంద్రం అడ్డాగా మారింది. మండల కేంద్రంలో పేదల బియ్యం టాటా ఏసీలు, బోలోరాలు ద్వారా తరలిస్తున్నారు. ఈ మాఫియా డాన్ కు ఆయా వాహనాలకు సంబంధించిన వ్యక్తులు సహకరిస్తున్నట్లు సమాచారం తెలియ వస్తుంది. ఈ డాన్ తిరువూరు తో పాటు తెలంగాణ ప్రాంతం నుండి కూడా రేషన్ దందా చేస్తున్నట్లు తెలియ వచ్చింది. ఈ డాన్ సుమారు ఒక నెలకు 20 లారీల సరుకు అక్రమముగా రవాణా చేస్తున్నాడు అంటే ఎంత పెద్ద మొత్తంలో కోట్ల వ్యాపారం జరుగుతుందో ప్రజలు బహిరంగముగ చర్చించుకోవడంతో మనకు అర్థమవుతుంది. ఇంత జరుగుతున్న అధికారులకు సమాచారం లేదంటారా అంటే నిద్ర నటిస్తున్నారని చెప్పాలి అంటున్నారు మండల ప్రజలు. సివిల్ సప్లై, రెవెన్యూ మిగతా 3లో



## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

- 19న సీఎం చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రానికి వాణిజ్య, రాజకీయ కేంద్రమైన విజయవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో జనవరి 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల 2

ప్రతి పేదవానికి లేబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతోనే..

## వికసిత భారత్ సంకల్ప యాత్ర



2

భారత్ - ఇజ్రాయిల్ సంబంధాలు

## మరింత బలోపేతం!



భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి నవోర్ గిలోన్

విజ్ఞాన్స్ యూనివర్సిటీను సందర్శించిన ఇజ్రాయిల్ ప్రతినిధులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారత్ - ఇజ్రాయిల్ దేశాల మధ్య అగ్రికల్చర్ రంగం విభాగంలో టెక్నాలజీతోపాటు పరస్పర అవగాహన సంబంధాలు మిగతా 2లో...

# 14, 15 తేదీల్లో పండగంటే ఇట్టి వుండాలే, బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు




**విజయవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :** వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్లా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీ మణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తెలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యా రాగం సీరియల్ నటీనటులు, గాయనీగాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం.

ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా, వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్ లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోడానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్య భరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తుండేలా అందిస్తారు. ఈ ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రదానం తర్వాత ప్రేక్షకులకు మరొక సర్ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకువచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు. ఆ సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా మునుపెన్నడూ లేని విధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాలీని తయారు చేసింది. రకరకాల ప్రాంతాలకు చెంది న స్వీట్లు, పిండి వంటలు, పచ్చళ్లు, పొడులు, కూరలు.. ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహారపదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలా అతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుంది. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు, మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అందిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ మీరూ మిస్ కాకండి!....




## లీడ్ ఛాంపియన్‌షిప్స్‌తో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

**విజయవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, ఈ నెల 7వ తేదీన బెంగళూరులో జరిగిన గ్రాండ్ ఫినాలే ఈవెంట్‌లో లీడ్ ఛాంపియన్‌షిప్స్ 2023 విజేతలను ప్రకటించింది. కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్, సహకారం వంటి 21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాలు నిర్మించటంతో పాటుగా చిన్న పట్టణాల నుండి విద్యార్థులకు వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన విశ్వాసాన్ని పెంపొందించడానికి అవకాశాన్ని అందిస్తూ, భారతదేశంలోని 3000 కంటే ఎక్కువ లీడ్ ఆధారిత పాఠశాలల నుండి 1.2 మిలియన్ల విద్యార్థులకు అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి వేదిక లీడ్ ఛాంపియన్‌షిప్స్.

## తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు అమెజాన్ ఇండియా

**విజయవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌పై మిచాంగ్ తుఫాను విధ్వంసక ప్రభావం నుంచి తక్షణమే ఉపశమనం కలిగించేందుకు, ప్రభావిత వర్గాలకు క్లిష్టమైన సామాగ్రిని అందించడానికి అమెజాన్ ఇండియా తన విపత్తు సహాయ నెట్‌వర్క్‌ను వేగంగా యాక్టివేట్ చేసింది. రిసోర్స్ సెంటర్ ఫర్ పార్టిసిపేటరీ డెవలప్‌మెంట్ స్టడీస్, యే ఇండియా, స్వస్తి, అసోసియేషన్ ఫర్ ది సోషల్, ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ యాక్టివిటీస్ ఫర్ ది పూర్ కమ్యూనిటీస్, గ్లోబల్ రిలీఫ్ యాక్టివిటీస్ ఆఫ్ పూర్ అండ్ ఎక్యుమెనికల్ సొసైటీ, యునిసెఫ్ లతో సన్నిహితంగా పని చేసింది. అమెజాన్ ఇండియా ఇప్పటికే వెయ్యి షెల్టర్ కిట్‌లు, దాదాపు 2500 రేషన్ కిట్‌లు, 2000 రెడీ టు ఈట్ మీల్స్, 600 టార్పాలిన్ షీట్‌లు, దాదాపు 3000 బ్లాంకెట్‌లను చెన్నై, చెంగల్పట్టు జిల్లా, చిత్తూరు జిల్లాలోని బాధిత వర్గాలకు అందించింది.

## టాటా ఏఐఏ బిమారత్ డ్రైవ్ విస్తరణ

**విజయవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ :** 2047 నాటికి అందరికీ బీమా అనే ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యానికి మద్దతుగా, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ (టాటా ఏఐఏ) వెస్ట్ బెంగాల్‌లోని అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలు బీమాపై అవగాహన, చొచ్చుకుపోవడానికి అనేక కార్యకలాపాలను నిర్వహించింది. ఈ కార్యకలాపాలలో కంపెనీ శాఖలు, భాగస్వామ్య శాఖలలో ఆన్ గ్రౌండ్ ఈవెంట్‌లు, పౌరులతో ఫోకస్ గ్రూప్ డిస్కషన్‌లు, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, రెగ్యులేటర్‌లు, పరిశ్రమ సహచరులతో సమన్వయంతో ప్రత్యేక అవగాహన డ్రైవ్‌లు ఉన్నాయి.

## ఎమ్మెల్సీ రుహుల్లాను షాబుఖారి బాబా ఉరుసు వేడుకలకు ఆహ్వానించిన మతగురువులు అల్తాఫ్ బాబా



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** కొండపల్లి బి కాలనీ లో ప్రఖ్యాత హజ్రత్ షాబుఖారి బాబా వారి ఉరుసు వేడుకల సందర్భంగా ఈ నెల 21 నుండి జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా కు బుధవారం సూఫీ మతగురువులు, షాబుఖారి బాబా లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ అజిత్ సింగ్ నగర్ డాబాకొట్ల సెంటర్ లోని ఎమ్మెల్సీ రుహుల్లా కార్యాలయంలో అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో ఉరుసు మహోత్సవాల కమిటీ ప్రతినిధులు రుహుల్లా ను కలిసి,ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సత్కరించారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజ, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హఫీజుల్లాను సత్కరించి, ఆహ్వాన పత్రికలను అల్తాఫ్ బాబా అందజేశారు. సర్వమానవాళి సంక్షేమాన్ని కోరుతూ ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. తన కార్యాలయానికి విచ్చేసిన సూఫీ మతగురువులు అల్తాఫ్ బాబాను ఎమ్మెల్సీ రుహుల్లా సత్కరించారు.

## వాహనాల తనిఖీ ఏడు మద్యం సీసాలు పట్టివేత



**కంచికచర్ల జనవరి 10 మేజర్ న్యూస్:** ఏపీలో ఎన్నికల వేడి అందుకోవడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా బుధవారం కీసర టోల్గేట్ వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై సుబ్రహ్మణ్యం వాహన తనిఖీలు చేశారు. కేసర టోల్గేట్ వద్ద ప్రతి కారుని ఆపి ఎస్సై సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో హైదరాబాదు నుండి పాలకొల్లు వెళుతున్న కారును తనిఖీ చేయగా ఏడు మద్యం లీటర్ల సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వారిని మద్యం సీసాలతో స్టేషన్ కు తరలించారు.ఎటువంటి పత్రాలు లేకుండా నగదు తరలిస్తే స్వాధీనం చేసుకొని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఆడుదాం - ఆంధ్రా మండల టోర్నమెంట్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బుధవారం స్థానిక నోబుల్ కాలేజీలో ఆడుదాం - ఆంధ్రా మండల టోర్నమెంట్ ప్రారంభించిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మూడ చైర్మన్ భవాని విఠల్, కార్పొరేటర్లు, మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ జి చంద్రయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం

**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం హైస్కూలులో బుధవారం ఆడుదాం ఆంధ్ర పోటీలను జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన మట్టిలో మాణిక్యాలను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పాల్గొనేలా ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని తెలిపారు. క్రీడల్లో రాణిస్తూ ఎందరో ఉద్యోగాలు పొందడమే గాక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆడుదాం ఆంధ్రలో యువత పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ బి. విష్ణుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ దందా.. విజిలెన్స్‌కు సవాల్

(మొదటిపేజీ తరువాయి)

యంత్రాంగం పలు అధికారులు అండదండలు, వారు కనుసన్నలతోనే రేషన్ బియ్యం దారి మళ్లుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదంటున్నారు ప్రజలు. తిరువూరు మండల కేంద్రంగా సాగుతున్న అక్రమరేషన్ సరిహద్దులు దాటి విస్తరిస్తుందని సమాచారం ఈ ప్రాంతంలో కోడైకుస్తుంది. అక్రమ తరలింపు విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నప్పటికీ ఆ శాఖ అధికారులు, స్థానిక వ్యాపారులు, కొంతమంది అండతో వ్యాపారం చేస్తున్న ఈ దాన్ కు అడ్డుకట్ట పడకపోవడంతో కోట్లాది రూపాయల సంపాదిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ దాన్ టావీలర్ల ద్వారా బియ్యాన్ని ప్రతిరోజు దారిమళ్లిస్తున్నారని అలా బియ్యాన్ని దాటించడానికి ఒక్కో గ్రామంలో కూలి ఇచ్చి మరి నిరుపేదలను దళారులుగా మార్చడంలో ఈ దానుకు సాటి లేరని చెప్పాలి అంటున్నారు ప్రజలు. ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టి పేదల కు అందిస్తున్న రేషన్ బియ్యం ఆ దాన్ అక్రమంగా తరలించడానికి ప్రతి నెల అధికారుల అండదండలు ఉన్నాయని చెప్పుచు ఈ దందా కొనసాగి స్తున్నాడు. ఈ దాన్ పట్టుబడినప్పుడు గత కొన్ని సంవత్సరంలుగా పలు ప్రాంతాల్లో కూడా కేసులు నమోదు చేసిన సమాచారం ఉంది. అయినప్పటికీ తనకు ఎటువంటి చట్ట సంబంధమైన షీట్ నమోదు కాబడలేదు. ఈ దాన్ పై ప్రభుత్వం చట్టపరంగా కఠినమైన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తాను చేస్తున్న రేషన్ దందా లో భాగంగా లక్షల్లో మామూళ్లు అధికారులకు అందిస్తున్న అని చెప్పుచు క్రింది స్థాయి అధికారులతో ఫోన్లు చేయించి బెదిరిస్తున్న వైనం వెలుగులోకి వచ్చాయి. ఒక వ్యక్తిపై ఛాలెంజ్ చేసిన దాన్ తన నోటి దూలతో అధికారులపై అనేక వ్యాఖ్యలు చేస్తున్నట్లు మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. అసలు గవర్నమెంట్ సంచులతో కలిగిన బియ్యం బస్తాలు ఏ చౌక డిపో నుండి సేకరిస్తున్నాడు. ఆ చౌక డిపో లైసెన్స్ రద్దు చేయాలని ప్రతి చౌక డిపో మీద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజల నుండి డిమాండ్ వస్తుంది. రేషన్ మాఫియా దాన్ ఆగడాలపై ఆ శాఖ మంత్రి ఈ విషయంలో జిల్లా సివిల్ సప్లై అధికారుల మీద కోపోద్రికులైనట్లు సమాచారం తెలియవచ్చింది. అక్రమ దందాపై డేగ కన్ను వేయవలసిన విజిలెన్స్ అధికారులు మొక్కుబడి తనిఖీలతో కట్టడి చేయలేకపోతున్నారని పలు విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఇటువంటి దందాలకు చెక్ పెట్టవలసిందిగా జిల్లా కలెక్టర్ ను మండల ప్రజలు వేడుకుంటున్నారు.

**అక్రమార్కులపై పీడీ యాక్ట్ :** బియ్యం అక్రమ రవాణా చేసే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని అప్పుడే ఈ దందాను అరికట్టవ చ్చునని తెలుస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉన్నదని విషయం తెలిసినప్పటికీ స్థానిక అధికారులు, విజిలెన్స్ యంత్రాంగం బియ్యం వ్యాపారులపై సరైన దృష్టి సారించకపోవడం, కొందరు అధికారులు నెలవారి మామూలు పొందడం వలన అక్రమ బియ్యం చేస్తున్న వ్యాపా రులపై పీడీ యాక్ట్ కేసులు కావడం లేదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యాపారులు దర్జాగా పేదలబియ్యాన్ని రూ. 10ల వరకు కొనుగోలు చేస్తున్నారని ప్రజలు బాహటంగానే చెప్పుకుంటున్నారు. ఇంత చేస్తున్న ఆ దాన్ పై పిడి యాక్ట్ కేసులు ఎందుకు నమోదు కావడం లేదని ప్రజాస్వామికవా ధులు, మేధావి వర్గం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెస్తున్న ఈ మాఫియా దాన్ పై ప్రత్యేకంగా నిఘా పెట్టి పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసినట్లయితే అక్రమ రేషన్ బియ్యం దం దాను సమూలంగా అరికట్టవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.



## తలశిల మృతికి మండలి సంతాపం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సాగర్ ఆక్వాఫీడ్స్ అధినేత తలశిల శ్రీనివాస్ ఆకస్మిక మరణం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక అగ్రహారంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను బుధవారం సాయంత్రం ఆయన పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. చల్లపల్లి పాత్రికేయుడు ఉప్పాల మోహన కృష్ణ మాతృమూర్తి ఉప్పాల శివలక్ష్మి(పాప) ఇటీవల మృతి చెందాగా బుద్ద ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుద్ధప్రసాద్ వెంట చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, ప్రముఖులు కోనేరు బలరాం, మద్దిపట్ల జగన్మోహన రావు, షేక్ నబీ ఘోరీ, పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.

## యం.ఆర్.ఆర్.కళాశాలలో రక్తదాన శిబిరం



**నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్:** పట్టణంలోని యం.ఆర్.ఆర్. ఫార్మశి కళాశాలలో ఛైర్మన్ భాను చందర్ వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమం, యం.ఆర్.ఆర్. కళాశాల ఛైర్మన్ మేచర్ల భాను చందర్ వారి కుమారుడు కార్తికేయ చందర్ గుర్తుగా ఫార్మసీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం జిజిహెచ్ సంస్థ విజయవాడ వారికి రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ భాను చందర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన అవసరం ఉన్నవాళ్ళకి ప్రాణ దానం చేయడం అని,కొన్ని జీవితాలని నిలబెట్టిన వారము అవుతామని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విధ్యార్థినీ విధ్యార్థులకు కళాశాల ఛైర్మన్ భాను చందర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.సురేష్ కుమార్, డాక్టర్ యం.స్రవంతి, డాక్టర్ మణి, డాక్టర్ మాధవి, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మండల స్థాయి ఆటలు పోటీలను ఎమ్మెల్యే రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రభాగాన నిలపాలని అందుకు గ్రామీణ స్థాయి నుండి ఆణిముత్యాలను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం అని తెలిపారు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారానే ఉత్తమ క్రీడాకారులను గుర్తించగలుగుతామన్నారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు గ్రామాలకు రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే రమేష్ బాబు కోరారు ఈ పోటీలలో పలుచోట్ల పాల్గొని గెలిచిన వారిని పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు వైసిపి రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జై గోపాల్, ఎంపీడీవో ఎం మరియాదేవి తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, ఎంఈవోలు ఎంశివశంకర్ రావు,అన్నపురెడ్డి పిచ్చయ్య వ్యాయామ ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమం : మంత్రి జోగి రమేష్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో మధ్యవర్తిత్వం, అవినీతికి తావు లేదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన వారి తనయుడు జోగి రాజీవ్‌తో కలిసి పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం తరకటూరు గ్రామ సచివాలయ పరిధిలోని తరకటూరు, పినగూడూరులంక, పర్ణశాల, తరకటూరుపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్దిని ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు వివరించి చెప్పారు. ఈ క్రమంలో ఆయా గ్రామస్తులు విన్నవించిన సమస్యలను మంత్రి సావధానంగా ఆలకించి అధికారుల సమక్షంలోనే వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చారన్నారు. అక్క చెల్లెమ్మలకు అమ్మఒడి, ఆసరా, చేయూత, కాపు నేస్తం, రైతులకు రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి, అవ్వా తాతలకు పింఛను, వివిధ చేతివృత్తుల వారికి ఆర్థిక సాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రికి అందరి చల్లని దీవెనలు, ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు. మంత్రి ఇంటింటిని సందర్శిస్తున్న క్రమంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న తరకటూరు గ్రామానికి చెందిన తోట వినయ్ బాబు భార్య తోట దీప్తిని పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆన్లైన్లో సమస్యలు తలెత్తడం వల్ల ధాన్యం లోడు వెళ్లకుండా ఆగిపోయాయని గ్రామానికి చెందిన బాదర్ల చెన్నకేశవరావు, ప్రకాశం మంత్రి దృష్టికి తీసుకురాగా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించారు. తరకటూరు గ్రామంలోని ఎస్టి కాలనీలో కరెంటు స్తంభాలు, మంచి నీటి పైపులైను, రోడ్డు నిర్మాణాలు త్వరలో చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దని సంబంధిత అధికారులకు సూచించారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదాము, కార్యాలయ భవనం ప్రారంభోత్సవం

తరకటూరు గ్రామంలో రూ. 26.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదాము, కార్యాలయ భవనంనకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రారంభోత్సవం చేశారు. బుధవారం ఆయన తరకటూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ మార్గమధ్యంలో నూతన భవనమునకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదన రావు, కేడీడీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, తరకటూరు ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు, తరకటూరు, కేడీసీసీ బ్యాంక్ గూడూరు బ్రాంచ్ మేనేజర్ ఫణి కృష్ణ, తరకటూరు, గూడూరు గ్రామ సర్పంచ్‌లు చిన్నం వెంకట రమణమ్మ, లింగం సులోచన రాణి, గూడూరు ఎంపిడిఓ డి.సుబ్బారావు, తహశీల్దారు విజయ్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు పర్ణం పెదబాబు, పార్టీ నాయకులు గొరిపర్తి రవి, మోటేపల్లి రత్నారావు, బళ్ళ గంగయ్య, నాగబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని "లచ్చపాలెం గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాలుగన్నరేళ్లలో నందిగామ నియోజకవర్గ చరిత్రలో కనీ విని ఎరగని అభివృద్ధి జరిగిందని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో గెలుపు సాధించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక చేసిన, చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడానికే ప్రతి గడపకు వెళ్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కేవలం దుష్ప్రచారాలు మాత్రమే నమ్ముకుందని, గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు మర్చిపోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వారికి ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని కొనియాడారు. ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని సీఎం జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో వారంతా సంతోషంగా ఉన్నట్లు చెబుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో వైభవంగా శాంతి కళ్యాణం



**గన్నవరం, మేజర్ న్యూస్ :** లోకకల్యాణార్థం గన్నవరంలో టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ చేస్తున్న మహాచండీ యాగం చివరిరోజైన బుధవారం శాంతికళ్యాణం వైభవంగా జరిపారు. లోకకల్యాణార్థం, రానున్న ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీ సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో యార్లగడ్డ మహాచండీ యాగం చేపట్టారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టీడీపీ కార్యాలయం ఆవరణలో ఈనెల 7వ తేదీ మహాచండీ యాగం ప్రారంభంకాగా నాలుగురోజులపాటు జరిగిన ఈ క్రతువు బుధవారం శాంతికల్యాణంతో ముగిసింది. బుధవారం వేకువజామున 4 గంటలకు యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు యజ్ఞకులుగా చండీహోమం, మహాసుదర్శనహోమం చేసిన అనంతరం నక్షత్రనవగ్రహహో మం జరిపారు. ఉదయం 6.45 గంటలకు యజ్ఞస్వామి దేవుళ్ళ మణికం ఠశర్మ ఆధ్వర్యంలో 30మంది ఋత్విక్కుల వేదమంత్రోచ్చారణ మధ్య ఎర్రటి పట్టువస్త్రంలో గంధపుచెక్క, పంచలోహాలు, కర్పూరం, యాలుకలు తదితర హోమద్రవ్యాలను హోమగుండానికి సమ్పర్పించి మహాపూర్ణాహుతి జరపటం తో యాగక్రతువు పూర్తయ్యింది. అనంతరం యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు పీటల పై కూర్చుని శాంతికళ్యాణం జరిపారు. అనంతరం యా గం నిర్వహించిన యార్లగడ్డ దంపతులకు పండితులు ఆశీర్వచనం అందిం చారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, కొల్లా ఆనం ద్, తగరం కిరణ్, బడుగు జాన్సీ, గూఢపాటి తులసీమోహన్, గుండపనేని ఉమాప్రసాద్, తుల్లి మిల్లి జాన్సీ, బేతాళ ప్రమీలారాణి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తెలుగుదేశం పార్టీతోనే ముస్లింల అభ్యున్నతి : జనాబ్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్



పొన్నూరు మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి పని చేస్తుందనిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. స్థానిక జి బి సి రోడ్డు బుడే మేస్త్రి లారీ షెడ్డు ఆవరణలో ఏర్పాటుచేసిన ముస్లిం మైనార్టీల శంఖరావం బుధవారం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లారీ ఓనర్ నయం జానీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం 4 లారీలను మెయింటెనెన్స్ చేసేవాన్ని అని ప్రస్తుతం పెరిగిన డీజిల్, గ్రీన్ టాక్స్, బ్రేక్ అయ్యే ఖర్చు, క్వార్టర్ టాక్స్ దృష్ట్యా లారీలను నిర్వహణ చేయలేక ఒక లారీ తో జీవనం గడుపుతున్నానని పరిస్థితులు ఇలాగే ఉంటే ఉన్న లారీని కూడా అమ్ముకునే పరిస్థితి వస్తుందేమో అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోనగర్ ప్రెసిడెంట్ రఫీ మాట్లాడుతూ ఆటోనగర్లో ఉన్న 270 మంది యూనియన్ సభ్యుల మరియు దీని మీద ఆధారపడిన మిగతా వారి చిరకాల కోరిక ఆటోనగర్ అని దాని త్వరగా ఏర్పాటు చేసేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరినారు. షాపుల అద్దెలు విపరీతంగా పెరిగాయని, తన వద్ద నలుగురు వర్కర్స్ ఉంటే ఒక్కొక్కరికి 10000 చొప్పున 40 వేలు చెల్లించాల్సి వస్తుందని, కానీ వారు 10000తో వారికి కుటుంబాలను సాగించ లేకపోతున్నారని పెరిగిన ఎద్దుల దృష్ట్యా టాక్స్ల దృష్ట్యా వారికి జీతాలు పెంచ లేని పరిస్థితి ఏర్పడి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటోనగర్ సమస్యను త్వరగాపరిష్కరించాలని కోరారు. ఆర్టిఏ ఏజెంట్ లియాకత్ మాట్లాడుతూ నా అనుభవంలో ఎన్నడు చూడని విధంగా అన్నిటి పైన టాక్సు వేస్తూ వర్కర్స్ ని తీవ్రమైన ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు కుటుంబాలు జరగదానికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే ఈ సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కారం చేయాలని కోరారు జానీ బేగ్ మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీ హయాంలో డీజిల్ రేట్లు పక్క రాష్ట్రాల కన్నా తక్కువగా ఉంటే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ కర్ణాటక కంటే మన రాష్ట్రంలోనే డీజిల్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని, స్క్రాప్ అయిన లారీ అమ్మాలంటే అన్ని టాక్సు కట్టాల్సిందే అన్న నిబంధనతో లారీ అమ్మిన వచ్చిన డబ్బులు కంటే టాక్సు ఎక్కువ కట్టాల్సి వస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో డ్రైవర్లుగా ఉన్నవారు ఓనర్స్ అయ్యారని కానీ వైసీపీ వచ్చిన తర్వాత పెరిగిన గ్రీన్ టాక్స్ బ్రేక్ అయ్యే ఖర్చు క్వార్టర్ టాక్సు భారం వలన ఓనర్లు కాస్త మళ్లీ డ్రైవర్లు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, నిర్వహణ వెయ్యులు పెరిగి లారీ ఓనర్స్ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే లారీ ఫీల్డు ఇండస్ట్రియల్ ఫీల్డ్ గా తీసుకునేందుకు అధినాయకుడు దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. పొన్నూరులో ఆటోనగర్ ఏర్పాటుకు ఏపీఐఐసీ ద్వారా ప్రపోసల్ పెట్టి భూమిని తీసుకొచ్చేందుకు శాయశక్తుల ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఆటోనగర్ యూనియన్ వర్కర్స్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ పొన్నూరు పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు అనేది ఇక్కడి కార్మికుల చిరకాల కోరికని వారి కోరిక నెరవేరేందుకు తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు... అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య పెరిగిన టాక్సు డీజిల్ రేట్లు థర్డ్ పార్టీ ఇన్సూరెన్సు ఈ సమస్యలను వెంటనే అధినాయకుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆటోనగర్ భూముల కోసం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వెనుక తిరగటం ఎండమావుల కోసం వెళ్లడం లాంటిదని ప్రస్తుత పాలకులు మిమ్మల్ని మభ్యపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారే తప్ప ఆటోనగర్ నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చూడటం లేదనేది ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. వర్క్ బోర్డ్ భూములు 60 వేల ఎకరాలు ఉన్నాయని అవి ఎక్కడున్నాయి ఎవరి చేతిలో ఉన్నాయో మీరందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వర్క్ బోర్డ్ భూములు వైసీపీ నాయకుల తెలిపారు. చంద్రబాబు నాయుడు హయాంలో 500 ఎకరాలు పైగా వేరే వాళ్ళ చేతిలో ఉన్న బోర్డ్ భూములను వాపస్ తీసుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. లోకేష్ పాదయాత్రలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతకు ముస్లిం బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ బ్యాంకు ద్వారా వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ముస్లింలు ఎదుగుదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మైనార్టీలకు పరిపూర్ణమైన సహకారం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్, లారీ ఓనర్స్, డ్రైవర్స్, మెకానిక్స్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ సిఐగా దశరథ రామయ్య



తెనాలిక్రైమ్, మేజర్ న్యూస్: ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.దశరథరామయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సిఐ కె.చంద్రశేఖర్ విఆర్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించి పనిచేస్తానని, శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# మాజీ చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్‌కు ఆటోనగర్ ఏర్పాటుకు వినతి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం లో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం నందు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రం నందు గత తెలుగుదేశం ప్రభుత్వములో గ్రీన్ టాక్సులు రూ.200 ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ ను అమాంతం రూ.13,500/- చేసినారని . హైవే రాడ్ కేసులు లోగడ రు 1000- ఉంటే ప్రస్తుతం 19,000/- చేసినారని . ఆంధ్రప్రదేశ్ లో టాక్సులు అదనంగా 40% పెంచినారని క్వార్టర్ టాక్స్ 3,200 నుండి 5000 వరకు పెంచి నారని, డీజిల్ రేట్లు గత ప్రభుత్వంతో పోల్చుకుంటే లీటర్కు 30 రూపాయల నుండి 40 రూపాయలు వరకు పెరిగి లారీ ఓనర్లు వ్యవస్థ జీవనాధి కుదేలు అయిపోయినది వినత్రిపత్రం అందజేసినారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన షరీఫ్ తెలుగుదేశం పార్టీ అధిష్టానంతో మాట్లాడి లారీ ఓనర్స్ మరియు ఆటోనగర్ యూనియన్ వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రోటరీ క్లబ్ పొన్నూరు చేస్తున్న సేవలు అమోఘం.. రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి




పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుందని రోటరీ 3150 గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు కు గవర్నర్ విజిట్ లో భాగంగా బుధవారం విచ్చేసిన ఆయన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భవిత కేంద్రానికి ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు తదితర సామాగ్రి అందజేశారు. కేంద్రంలోని విద్యార్థులతో కొద్దిసేపు ఆయన సంభాషించారు. మండల పరిధి లోని కసుక్రులోని అమ్మ సేవా నిలయం లోని వృద్ధులకు నిత్య అవసరాలను అందజేసి వారి మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచవ్యా ప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. విద్య వైద్యంతో పాటు స్వచ్ఛమైన నీరు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందే విధంగా రోటరీ సమర్థవంతంగా అందరి మన్ననలు పొందే విధంగా పనిచేస్తున్న దన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పోలియో మహమ్మారిని తరిమికొట్టడంలో సంపూర్తిగా పనిచేసిన రోటరీ క్లబ్ ప్రస్తు తం ప్రపంచవ్యాప్తంగా పేదరిక నిర్మూలన విద్య వైద్యంపై దృష్టి సారించిందన్నారు. పొన్నూరు రోట రీ క్లబ్ పలు సేవా కార్యక్ర మాలతో అన్ని క్లబ్బుల కన్నా మిన్నగా సేవ లందిస్తూ మిగిలిన క్లబ్బులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాస రావు బోడపాటి రామారావు అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్ రోటరీ క్లబ్ సభ్యులు పాములపాటి రవీం ద్రనాథ్, బివి చౌదరి ఎన్ మేఘనాథ్ జీఎంఎస్ గుప్తా, ఎన్. బాలకృష్ణ ,ఎం ఎం ఖుద్దూస్, తోట భాను ప్రసాద్, డాక్టర్ రవి రాకేష్, కే రామకృష్ణ, దొరబాబు, రాజేంద్ర చౌదరి, మహమ్మద్ జిలాని, జి రాధాకృష్ణ, వెలగా వెంకటేశ్వర్లు, కే రామచంద్ర రావు , కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుతోపాటుగా శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి సారించి భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని శాస్త్రవేత్త డాక్టర్ ఎలిషా మోహిత్ కుమార్ కోరారు. గుంటూరు నగర శివారు నల్లపాడు లయోలా పాఠశాలలో బుధవారం సాంకేతిక ప్రదర్శన (ఎగ్జిబిషన్) జరిగింది. కార్యక్రమానికి మోహిత్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సాంకేతిక ప్రదర్శన కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు. దీనివల్ల వారిలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభా పాటవాలు వెలికితీయవచ్చునని సూచించారు. అంతేకాకుండా విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలు బయటపడతాయని చెప్పారు. ముఖ్యంగా టీం వర్క్ అలవడుతుందని సూచించారు. ప్రిన్సిపల్ ఫాదర్ బి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో సాంకేతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వివిధ సైన్స్ విభాగాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు రకాల ప్రదర్శనలతో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో భిన్నంగా ఆలోచించే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని వివరించారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం అభినందనీయమని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈ సందర్భంగా 2023లో జరిగిన పాఠశాల అంతర పాఠశాలల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. ఆంథోనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోస్త్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలకు సిద్ధమైన క్రీడా ప్రాంగణం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని దోస్త్ ఆధ్వర్యంలో ఈనెల 14న ఆదివారం జరిగే రంగవల్లుల పోటీలకు డాక్టర్ కె.ఆర్.ఎం ఎం డిగ్రీ కళాశాల మరియు కేఎన్ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం సిద్ధమైంది. మహిళలకు రెండు విభాగాలుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ తెలిపారు .గ్రామంలోని కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం పది గంటలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు .రెండు విభాగాలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 5116 రూపాయలు , షీల్డ్, రెండవ బహుమతిగా 3116 రూపాయలు షీల్డ్ ,మూడో బహుమతిగా 2116 రూపాయలు ,షీల్డ్ అందజేయనున్నట్లు దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ తెలియజేశారు.

## ఫిరంగిపురంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం



తాడికొండ మేజర్ న్యూస్: ఫిరంగిపురంలోని మార్నింగ్ స్టార్ కళాశాల, సెయింట్ పాల్స్ గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పోటీలను డ్వామా పిడి వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు దాసరి కత్తి రేణమ్మ, ఎంపీపీ షేక్ నర్గీస్ పాల్గొన్నారు.

## 12న ఉచిత మెగా వైద్యశిబిరం

తాడికొండ మేజర్ న్యూస్: ఫిరంగిపురం సెయింట్ పాల్స్ హైస్కూల్లో ఈనెల 12న మెగా ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు చిట్టా ఈశ్వ రసాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సీహెచ్ భరద్వాజరెడ్డి అన్నారు. చిట్టా ఈశ్వరసాయి వర్ధంతి సందర్భంగా శంకరకంటి నేత్ర వైద్యులచే కంటిపరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు, మందులు అందజేస్తామని చెప్పారు. గుంటూరు తలసీ వైద్యశాల డాక్టర్ సోమశేఖరరెడ్డి ఆధ్వర్యంలో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితం గా మందులు జేయనున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీలు చేస్తున్న దీక్ష కు మాజీ శాసనమండలి చైర్మన్ ఎండి షరీఫ్ సంఘీభావం



పొన్నూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ జనాబ్ మహమ్మద్ షరీఫ్ తో కలిసి అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి ఉద్యమానికి మద్దతు తెలపడం జరిగింది. అంగన్వాడీలపై ప్రభుత్వ నిరంకుశంగా వైఖరి నశించేవరకు వారి పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎండి షరీఫ్ హామీ ఇచ్చారు.

## న్యూట్రిషన్ ఫుడ్ అందజేత



మేడికొండూరు, మేజర్ న్యూస్ : మేడికొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ లో వైద్య సేవలు పొందేందుకు వచ్చిన గర్భిణీలకు హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి ) అమ్మ కోసం అనే కార్యక్రమము పేరుతో కావూరు కి (చెరుకుపల్లి మండలం) చెందిన దాత నెల్లేమ్మ మరియు హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో న్యూట్రీషియన్ ఫుడ్ అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు టీ అనిరుద్ మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తగినంత విశ్రాంతి నిద్రలి అవసరం అని ఒత్తిడి ఆందోళన దరి చేరనీయకుండా సమతుల్య ఆహారము పోషకాహారము తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ప్రసవం అనేది స్త్రీ జీవితంలో ఒక ముఖ్యమైన కాలమని, సులువైన ప్రసవం జరగాలంటే డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో సమకూర్చిందని ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు, సభ్యులు శ్రీలత సాంబశివరావు గర్భిణీలు హాస్పటల్ సిబ్బంది సి హెచ్ ఓ కె.వి.రమణారావు మేరీ జోస్నా శిరీష రహీం తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు



మంగళగిరి మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యాన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్-2 పోటీలు రెండో రోజు ఉత్సా హం గా జరిగాయి. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకు పది జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. యంఎకే కృష్ణా యపాలెం వర్సెస్ అల్ రౌండర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో యంఎకే కృష్ణాయపాలెం జట్టు గెలుపొం దింది. రామాలయం రాయల్స్ వర్సెస్ కొప్పరావూ రు కాలనీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కొప్పరా వూరు జట్టు, స్పార్టెన్స్ వర్సెస్ ఓల్డ్ బాయ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో స్పార్టెన్స్, యూసీ లెవన్ వర్సెస్ ఆత్మకూరు రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో యూసీ లెవన్, మహానాడు లెవన్ వర్సెస్ శామ్యూల్ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో మహానాడు లెవన్ జట్లు విజయం సాధించాయి. అన్ని మ్యాచ్‌లకు సామాజిక మాధ్యమాల ద్వారా స్కోర్ వివరాలను ఎప్పటికప్పుడు లైవ్‌లో అందిస్తున్నారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వా ది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. పలువురు టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు.

# జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది కి నూతన వస్త్రాలు బహూకరించిన చైర్మన్ హెనీ క్రిస్టినా దంపతులు



గుంటూరు మేజర్ న్యూస్: రానున్న సంక్రాంతిని ఆనంద ఉత్సాహాలతో జరుపుకోవాలని ఉమ్మడి గుంటూ రు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టిన ఆకాంక్షించారు జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవా రం జిల్లా పరిషత్ కార్యాలయం లో పనిచేస్తున్న ఆఫీసు సబర్డినేటర్లు అవుట్ సోర్సింగ్ సిబ్బంది గన్మెన్లకు నూతన దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది సంక్షేమం చూడటం తమ బాధ్యత అని తెలిపారు అందరూ సుఖసంతోషాలతో పండుగను మంచి వాతావరణం జరుపుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు కత్తెర సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# ముస్లింల కు తెలుగుదేశం పెద్దపీట ... శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి షరీఫ్



పొన్నూరు మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ హయాంలో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడంతో పాటు వారి అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి షరీఫ్ పేర్కొన్నారు. స్థానిక షరాఫ్ బజార్ మర్కస్ మసీదు వద్ద ముస్లిం మైనార్టీల శంఖారావం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలు అణచివేతకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిని మొండి చేయి చూపిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది ముస్లిం మైనార్టీ ఎస్సీ ఎస్టీ బీసీలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు మొండి చేయి చూపిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా ముస్లిం మైనార్టీలు ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు ముస్లింల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లింల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ప్రస్తుతం దాన్ని తుంగలో తొక్కి ముస్లింలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ముస్లింల కోసం హజ్ హౌస్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో పాటు హజ్ యాత్రకు వెళ్లే వారికి మార్గాన్ని సుఖమం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు .మాజీ ఎమ్మెల్యే సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ముస్లింలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని వారిని సముచిత స్థానం కల్పించడం ద్వారా వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి పని చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఓ పక్క తాను మైనార్టీల పక్షపాతి అని చెప్పుకుంటూ మరో ప్రక్క బీజేపీతో మీలాకత్ అయ్యి ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా చేస్తున్న నల్ల చట్టాలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి మద్దతు ఇస్తున్నది నిజం కాదా అని ఆయన నిలదీశారు. ముస్లిం మైనార్టీల కోసం రంజాన్ తోఫా దుల్హన్ ముబారక్, విదేశీ విద్య తో పాటు మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కట్టుబడి పని చేసిన ఏకైక నాయకుడు నారా చంద్ర బాబు నాయుడు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముస్లిం మైనార్టీల ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీల కు రక్షణ తెలుగుదేశం పార్టీ పాలనలోనే సాధ్యమవుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి భారీ ర్యాలీ ఐలాండ్ సెంటర్ మీదుగా బహిరంగ సభ వరకు సాగింది .ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్, పటాన్ అహ్మద్ ఖాన్ ,అబ్దుల్ ఘని, షేక్ బాజీ సాహెబ్ నాగూర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్ వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



పొన్నూరు మేజర్ న్యూస్ : బాపూజీ హిందీ విద్యాలయం మరియు వాసవి కపుల్స్ క్లబ్ వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో. పొన్నూరు లోని ఇంటికిపాడు రోడ్ లో గల శ్రీరామ పురపాలక ఉన్నత పాఠశాల నందు సంక్రాంతి సంబరాలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో ముగ్గులు వేయించి మరియు గేమ్స్ ఆడించి ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ప్రైజ్ థర్డ్ ప్రైస్ ఇవ్వడం జరిగింది విద్యార్థులు చక్కగా ఎంతో ఆసక్తితో ఆనందంతో ఈ గేమ్స్ లో పాల్గొన్నారు. వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్, వనిత క్లబ్ బాపూజీ హిందీ విద్యాలయం వారిని మరెన్నో సేవలు సమాజానికి అందివ్వాలని కోరారు 2024 నూతన సంవత్సరానికి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గా జయశ్రీ ఎన్నిక అయినందున బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రెసిడెంట్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మంగళగిరికి అందరూ కలసి రావాలి



మంగళగిరి మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనే మం గళగిరిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి నియో జకవర్గంలోని ప్రముఖులంతా కలసి రావాలని యు వనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలోని తటస్థ ప్రముఖులతో లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. బుధవారం నాడు తాడేపల్లికి చెందిన ప్రముఖులు దొంతిరెడ్డి మురళీకృష్ణారెడ్డి, తాడేపల్లి మహానాడు కాలనీకి చెందిన కాజ లక్ష్మీప్రసాద్, అదే ప్రాంతానికి చెందిన బుద్దా సోమేశ్వరరావులను యువనేత మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తొలుత తాడేపల్లి 4వవార్డులో నివసిస్తున్న దొంతిరెడ్డి మురళీ కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులు యువనేతను సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వ తోముఖాభివృద్ధికి అన్నివర్గాల సహకారం అవసరమని అన్నా రు. మరో 3నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అన్నివర్గా లకు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం తాడేపల్లి మహానాడు కాలనీకి చెందిన ప్రముఖ బిసి నేత, శ్రీప్రతిభ స్కూలు అధినేత కాజ లక్ష్మీప్రసాద్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. బిసిల పుట్టినిల్లు అయిన తెలుగుదేశం పార్టీ ద్వారా బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. జగన్ ప్రభుత్వ విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని తెలిపారు. విలీనం పేరుతో ఎయిడెడ్ విద్యాసంస్థల ఆస్తులను కొల్లగొడుతూ పేదవిద్యార్థు లకు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. మం గళగిరిని నెం.1గా మార్చే అభివృద్ధి ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని, ఇందుకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. తర్వాత తాడేపల్లి 23వవార్డు మహానాడు కాలనీకి చెందిన బిసి ప్రముఖుడు డాక్టర్ బుద్దా సోమేశ్వరరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. సోమేశ్వరరా వు ఆర్ఎంపి డాక్టర్ గా గత 20ఏళ్లుగా ఈ ప్రాంతంలో సేవలందిస్తున్నారు. మంగళగిరి నియో జకవర్గ పరిధిలో ఆరోగ్యసేవలను విస్తరించేందుకు మీవంటి సహాయ,సహకారాలు అవసరమని తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలను ఏర్పాటుచేసి నియోజకవర్గవ్యాప్తంగా వైద్యసేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. మంగళగిరి అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి మీవంతు సహాయ,సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం - నసీర్ మొహమ్మద్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం12 డివిజన్ చిన్న బజారు, లాలపేట ప్రాంతంలో ఇంటింటికి, కమర్షియల్ ప్రాంతంలో విస్తృతంగా తిరుగు తూ తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజ కవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్ర మంలో టిడిపి మరియు జనసేన నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడు తూలి జగన్ రెడ్డి అవినీతి అక్రమాలను కప్పిపుచ్చు కోవడానికి జరగని అభివృద్ధిని, ఎవరిని సంక్షేమ పథకాలను తన సొంత ఛానల్ లో పత్రికలలో పబ్లి సిటీ చేసుకుంటూ ప్రచార పిచ్చి తో ప్రజల సొమ్మును స్వాహా చేస్తూ వారిని మభ్యపెట్టే చర్యలు చేస్తున్నాడని దానికి దీటుగా ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం లో గతంలో చంద్రబాబు నాయుడు గారు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా ఈరోజు ప్రతి డివిజన్లో డిజిటల్ ప్రచార వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నామని గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఉన్న శాసనసభ్యుడు నియోజకవర్గం యొక్క అభివృద్ధిని అంధకారంలో పడేసాడని ప్రజలను పట్టించుకోకుండా తన సొంత వ్యాపారాలపై దృష్టి పెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నియోజ కవర్గ ప్రజల చేత చివాట్లు తింటున్నాడని తన అసమర్ధ తనని కప్పిపుచ్చుకోవడానికి ఈరోజు తన వారసులని తిప్పుతున్నాడని ఈ నాలుగు సంవత్సరాలలో ఏం పీకాడో సమాధానం చెప్పాలని నియోజకవర్గం లోని రోడ్లు, కాలువలు, వీధి దీపాలు , మంచినీటి పైపులు అన్ని అధ్వాన స్థితిలో ఉన్నాయని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసే నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు అబ్దుల్ సలీమ్, హఫీజ్,జాద,, బద్రి, గిరి,అబ్జల్, జహీర్, ముక్రమ్,ఫరీద్, యాసీన్, అంజాద్, మటన్ రఫీ, షఫీ, జానీ, గఫార్, ప్రసాద్, గౌసి, లాల లక్షణ్, సుభాని, కృష్ణ,అబ్దుల్ రషీద్, జనసేన నాయకులు:-లిదుర్గ ప్రసాద్,ఆంజన్, సుబ్బు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జనవరి 12లోగా ఓటర్ల క్లైములు పరిష్కరించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారత ఎన్నికల కమిషన్ వారు నిర్దేశించిన మేరకు డిసెంబర్ 9 వ తేది వరకు వచ్చిన క్లైమ్స్ మరియు ఆబ్జెక్షన్లను జనవరి 12 వ తేది లోపు పరిష్కరించి ఓటర్ల జాబితా స్వచ్చీకరణ పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, గుంటూరు నగర కమీషనర్ కీర్తి చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్ర శేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెష ల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం లో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి డా. సేవా కుమార్, భారతీయ జనతా పార్టీ తరు పున, రాచమల్లు భాస్కర రావు ( జిల్లా జనరల్ సెక్రెటరీ) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ ( జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆఫీస్ ఇన్చార్జ్) , తెలుగుదేశం పార్టీ తరపున కంచర్ల శివరామయ్య (కార్యాలయ సెక్రటరీ), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత 25 వారాల నుండి క్రమం తప్పక ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావే శాలు నిర్వహించి వారు సూచించిన అంశాలను నిబంధనల మేరకు పరిష్కరించటం జరుగుతున్నద న్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతిని ధులు ఎలక్టోరల్ రోల్ పనులు చాలా బాగా జరిగా యని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇప్పటి వరకు 1050 పెండింగ్ క్లయిం దరఖాస్తులు పరిష్కరించవలసి వుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి 12 వ తేది లోపు వాటిని సహేతుకంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత ఈఆర్ఓ లకు సూచించడం జరిగిందన్నారు. మరో రెండు రోజులలో గడువు ముగుస్తున్నందున పెండింగ్ అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని , ఎట్టి పరిస్థితులలోనూ గడువు లోపు చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ లకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవీం ద్రరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీకర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

# సామాజిక సమత సంకల్ప కార్యక్రమాలు నిర్వహించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజయవాడలో 125 అడుగుల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు సచివాలయ , మండల , జిల్లా స్థాయిలలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి , జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్ర శేఖర రావు తో కలసి అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్లు , మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్మించిన డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి 19 వ తేదీన ప్రారంభించనున్నందున రాష్ట్రమంతటా సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి సచివాలయంలో అంబేద్కర్ విగ్రహం ఫోటోలు డౌన్లోడ్ చేసుకొని స్థానిక పెద్దలతో కలసి పూలమాలలు వేయడం , అంబేద్కర్ విగ్రహ ఫ్లెక్సీ పై సంతకాలు సేకరించడం , సోషల్ జస్టిస్ పై సచివాలయ పరిధిలో చర్చ అవగాహన కార్యక్రమాలను నిర్వహించి వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలోనూ మారథాన్ , మానవహారాలు , ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలను సమ్మె విరమించి విధుల్లో చేరిన అంగన్ వాడీ కార్యకర్తలు , హెల్పర్స్ పంచనామా చేసి అప్పగించాలన్నారు. ఇప్పటికీ సమ్మెలో వున్న అంగన్ వాడీ కార్యకర్తలు , హెల్పర్స్ కు గురువారం ఉదయం 11 గంటల నాటికి నోటీసులు సర్వ్ చేసి నివేదిక అందించాలన్నారు. టేక్ హోమ్ రేషన్ , బాలామృతం పంపిణీని వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రత్యేక అధికారులు , మండల స్థాయి అధికారులు సందర్శించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. సంక్షేమ పథకలకు సంబంధించి జనవరి 23 వైయస్సార్ ఆసరా, ఫిబ్రవరి 5 న వైయస్సార్ చేయూత నిధులు జమ చేయనున్నందున నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ప్రీ లాంచింగ్ , లాంచింగ్ డే , పోస్ట్ లాంచింగ్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష -2, హౌసింగ్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించి సూచనలు అందించారు. సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు సచివాలయ స్థాయిలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మండల స్థాయిలో జనవరి 23 వ వరకు జరిగే క్రీడా పోటీలను సక్రమంగా నిర్వహించాలన్నారు. క్రీడలకు సంబంధించి ఆట స్థలాలు సిద్ధం చేయడం, షెడ్యూల్ ప్రకారం క్రీడలు నిర్వహించడం , స్కోర్ ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలన్నారు. క్రీడాపోటీలు విజయవంతంగా జరిగేలా ప్రత్యేక అధికారులు , మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన వారందరికీ కన్వీయన్సీ డీడ్ రిజిస్ట్రేషన్ చేయవలసి వున్నందున ఆన్లైన్ లో వున్న లబ్ధిదారుల వివరాలను పూర్తి స్థాయిలో చెక్ చేసుకొని తహశీల్దార్లు సిద్ధంగా వుంచుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సిఈఓ మోహన్ రావు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు , హౌసింగ్ పీడీ వేణుగోపాల్ , బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి , ఎస్సీ కార్పొరేషన్ ఈడి ప్రేమ కుమారి , ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , పంచాయితీ రాజ్ ఎస్. ఈ బ్రహ్మయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఖజానా కార్యాలయం పరిశీలన

గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఖజానా కార్యాలయల్లోని స్ట్రాంగ్ రూములలో వివిధ శాఖలు భద్రపరిచిన వస్తువులలో అవసరం లేని వస్తువులను రెండు రోజుల లోపు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో ఖజానా కార్యాలయాల్లో స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన వస్తువుల సమీక్ష, తనిఖీ, డిస్పోజల్, రిటెన్షన్ పై జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లా ఖజానా కార్యాలయం, సబ్ ట్రెజరీలలోని స్ట్రాంగ్ రూములలో గత కొన్ని ఏళ్లుగా వివిధ శాఖలు నిల్వ ఉంచిన వస్తువులలో అవసరం లేని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖజానా కార్యాలయం నుండి విత్ డ్రా చేసుకున్న ఆర్టికల్స్ ను నిబంధనల మేరకు డిస్పోజ్ చేయాల్సి వుందని తెలిపారు.

# కాలువలో మునిగి బాలుడు అదృశ్యం



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: ఈతకు వెళ్లి కాలువలో మునిగి బాలుడు అదృశ్యమైన ఘటన రూరల్ మండలం సంఘంజాగర్లమూడిలో చోటుచేసు కుంది. తాలూకా ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు పట్టణా,దర్గా మాన్యంకు చెందిన కౌలూరి నాని(18)స్నేహితులతో కలసి బుధవారం సంఘంజాగర్ల మూడి బకింగ్ హెూమ్ కాలువలో ఈతకు వెళ్ళగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు.సమాచారం అందుకున్న పోలీసు లు రెవిన్యూ అధికారులకు సమాచారం అందించి అదృశ్యమైన బాలుడి ఆచూకీ కొరకు వెతుకుతున్నారు.

# టాలెంట్ ఎక్స్ ప్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ



తెనాలి,మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్, దర్శకుడు కనపర్తి రత్నాకర్ ఎడిటర్ గా నిర్వహిస్తున్న టాలెంట్ ఎక్స్ ప్రెస్ నూతన సంత్సర కలెండర్ ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కనపర్తి అబ్రహాం లింకన్ బుధవారం ఆవిష్కరించారు.స్థానిక బస్టాండ్ సమీపంలో లోని అంబేద్కర్ సేవా ట్రస్ట్ కార్యాలయం లో కాలెండర్ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా గా అబ్రహాం లింకన్ మాట్లాడుతూ టాలెంట్ ఎక్స్ ప్రెస్ ద్వారా సమాజం లోని పలు విషయాలను, సమస్యలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న రత్నాకర్ అభినందనీయులు అని అన్నారు. పత్రికా రంగం లో మరింత రాణించాలని సూచించారు. కార్యక్రమం లో టాలెంట్ ఎక్స్ ప్రెస్ సహ సంపాదకులు మేకల సుబ్బారావు, ప్రతినిధి అత్తోట సంజయ్ కుమార్, జర్నలిస్ట్ లు గుమ్మడి ప్రకాశరావు, అంబటి శ్యామ్ సాగర్, పి. పున్నయ్య, సి. హెచ్ చంద్రశేఖర్, హకీమ్ జాని, ట్రస్ట్ కార్యదర్శి డి. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు భారీ ఊరట



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు కు భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఒకేసారి ఏపీ హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించారు. వారంలోపు రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు ఇవ్వాలని తెలిపారు. పిటిషనర్లకు 48 గంటల ముందు నోటీసు ఇచ్చాకే విచారించాలని సీఐడీని ఆదేశించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్‌ఆర్), ఇసుక, మద్యం వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబుపై ఏపీ సీఐడీ కేసులు నమోదు చేసింది. వీటిపై ముందస్తు బెయిల్ కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో ఆయన 3 వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే వాదనలు ముగిసిన నేపథ్యంలో హైకోర్టు నేడు తన నిర్ణయాన్ని ప్రకటించింది. మద్యం కేసులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ శ్రీనరేశ్‌కూ ముందస్తు బెయిల్ మంజూరైంది.

# రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే జనసేన-టిడిపిల లక్ష్యం



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటి" కార్యక్ర ˇమంలో భాగంగా టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన పశ్చిమ సమ న్వయ కర్త బోనబోయిన శ్రీని వాస్ యాదవ్ ఆధ్వర్యంలో 32వ డివిజన్‌లో ఈ కార్యక్ర ˇమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఉమ్మడి మ్యానిఫెస్టో ద్వారా ప్రజల జీవనప్రమాణాలు పెరిగి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కు కుంటారన్నారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ... సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించామ న్నారు. రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, కరువు పరిస్థితి పై వైసిపీ ప్రభుత్వ తీరు గర్హనీయమన్నారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ సానుభూతిప రుల ఓట్ల తొలగింపు పై ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీ లకులు సింహాద్రి కనకాచారి. కట్టా కాళిదాస్, ఈరంటి వర ప్రసాద్,నాగ జయంతి, జనసేన రాదా కృష్ణ, కసుకుర్తి హనుమంతరావు, కరీముల్లా, రాంబాబు, మెహన్ రావు, గడ్డం శ్రీనివాస్, నారాయణ కొప్పాకుల, నర్రావుల చిన్నా, జనసేన డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దైవజనుడు డేవిడ్ కు. కన్నీటి వీడ్కోలు
















గుంటూరు, మేజర్ న్యూస్ : దైవజనుడు రెవ. జనిపల్లి డేవిడ్ భూస్థాపిత అంతిమయాత్ర బుధవారం ఆయన అభిమానుల మధ్య కొనసాగింది. జిల్లా నలుమూలల నుంచి పాస్టర్లు, అనేక మంది దైవజనులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, డేవిడ్ అభిమానులు, అనుచరులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎంతోమంది పాస్టర్లకు ఆయన మార్గదర్శకులుగా నిలిచారని పలువురు ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతోమంది దైవజనులకు ఆయన క్రీస్తు బోధనలు చేసి పునీతులయ్యారని, ఆయన సేవలు ఎంతోమందికి మార్గ దర్శకంగా నిలిచాయి కొనియాడారు. భగవంతుడిని నమ్ముకుని జీవిస్తూ ఎందరికో వాక్యోపదేశం చేస్తూ అందరి చేత మనసున్న మనిషిగా కీర్తించబడిన దైవజనుడు రేవ. జనిపల్లి డేవిడ్ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆయనను కడసారి చూసేందుకు గుంటూరు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, క్రిస్టియన్, పాస్టర్లు. పెద్ద ఎత్తున తరలివచ్చారు. పలువురు పట్టణ ప్రముఖులు బుధవారం ఆయన నివాసం వద్దకు వెళ్లి ఘన నివాళు లర్పించారు. ఎంతోమంది పాస్టర్లకు ఆయన మార్గదర్శకులుగా నిలిచారు. ఎన్నో చర్చిల నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించారనీ ఆయన భూస్థాపిత యాత్రలో పాల్గొన్న పలువురు పాస్టర్లు, అభిమానులు చెప్పారు.. నిత్యం ప్రార్థనలు చేస్తూ. దీనజనుల ఉద్ధరణకు పాటుపడ్డారన్నారు. బుధవారం మధ్యాహ్నం రత్నపురి కాలనీ నుంచి బయలుదేరిన అంతిమయాత్ర పాత గుంటూరు క్రిస్టియన్ స్మశాన వాటి వద్దకు చేరింది . అంతిమయాత్ర కొనసాగిన దారి పొడవునా అనేకమంది దైవజనుడు డేవిడ్ కన్నీటి వీడ్కోలు పలికారు. పెద్ద ఎత్తున నిర్వహించిన భూస్థాపిత కార్యక్రమానికి డేవిడ్ తో సన్నిహిత సంబంధం ఉన్న అందరు అభిమానులు పాల్గొన్నారు గుంటూరు నగరానికి చెందిన ప్రముఖులు కూడా డేవిడ్ ఇంటి వద్దకు వచ్చి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేయడంతో పాటు అంతిమయాత్రలో పాల్గొని తమ మమకారాన్ని చాటుకున్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆర్టీసి విజయవాడ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్ హామీ ఇచ్చారు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా బుదవారం అవనిగడ్డ డిపోకు విచ్చేసిన ఆయనకు కార్మికులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు తాను కార్మికులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు అధికారుల ముందు సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బంది ఉంటే విజయవాడలో నేరుగా తన కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలన్నారు విజయవాడ జోన్ కి త్వరలోనే 400 కొత్త బస్సులు రానున్నట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా 1600 బస్సులు కొనుగోలు చేయనున్నట్లు చెబుతూ వాటి లో 400 బస్సులను జోనికి కేటాయించినట్లు చెప్పారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకి బాధ్యత అప్పగించడం ద్వారా ఆర్టీసీని లాభాల బాటలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని అందుకు కార్మికులు మద్దతు కూడా అవసరమన్నారు అందరి ఐక్యతతో ఆర్టీసీని అగ్రగామిగా నిలిపేందుకు ప్రయత్నం చేయాలని మహేష్ కోరారు ఈ సందర్భంగా డిపోలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిబ్బంది గ్యారేజీ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్లు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. తొలుత ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తో కలిసి డిపో ప్రాంగణంలో చెట్లు నాటారు డి పి టి ఓ వాణిశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిపో మేనేజర్ కే హనుమంతరావు మాట్లాడుతూ యూనియన్లకు చెందిన నాయకులు డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు ముఖ్యంగా వాహనాల కండిషన్ మెరుగుపరచాలని అందుకు కావలసిన పనిముట్లను సమకూర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన ఎల్ఐసి ఉద్యోగుల వాకౌట్ సమ్మె




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎల్ఐసిలోని ఉద్యోగ సంఘాలైన ఫెడరేషన్ ఆఫ్ క్లాస్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆల్ ఇండియా ఎల్ఐసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాయింట్ ఫ్రంట్గా ఏర్పడి ఎల్బేసిలో ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న వివిధ డిమాండ్లపై బుధవారం ఒక గంట వాకౌట్ సమ్మెను నిర్వహించారు. ఈ సమ్మెలో భాగంగా వివిధ ఉద్యోగ సంఘాలతో కూడిన జాయింట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద సమ్మె సిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమ్మెను ఉద్దేశించి వివిధ సంఘాల నాయకులు ప్రసంగించారు. ఆగస్టు 1, 2022 నుండి జరగవలసిన వేతన సవరణ కోసం తక్షణమే చర్చలు ప్రారంభించాలనిబీ నూతన పెన్షన్ స్కీం క్రింద కవర్ అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కాంట్రిబ్యూషన్ ను 10 నుండి 14 శాతానికి పెంచాలని అన్ని కేడర్లలో తగిన నియామకాలు చేపట్టాలని ఉద్యోగులు, అధికారుల సమస్యలపై యాజమాన్యం యొక్క ఏకపక్ష వైఖరిని విడనాడాలని ఈ సందర్భంగా నాయకత్వం డిమాండ్ చేశారు. బ్యాంక్ ఉద్యోగ సంఘ నాయకులు కా॥ అజయ్ కుమార్ సమ్మెకు సంఘీభావాన్ని తెలియజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలోని యూనియన్లకు సంబంధించిన 761 మంది ఉద్యోగులు మచిలీపట్నం డివిజన్లో సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, వై. స్వామినాథ్, ఎస్.వి. రత్నారావు, మాధుర్, శ్రీనివాస్, బాల సుబ్రహ్మణ్యం, ఎస్. దిలీప్, రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు బిహెచ్.వి.ఎల్. రాధాకృష్ణ మూర్తి, నాగ య్యా నాయకత్వం వహించగా పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

## టీడీపీ శ్రేణులతో కలిసి బండి రామకృష్ణ తపసిపూడి గ్రామ పర్యటన



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామ కృష్ణ తపసిపూడి గ్రామ పర్యటన గ్రామ టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించారు. బందరు మండలం తపసిపూడి గ్రామంలో జనసేన టిడిపి ఉమ్మడి కార్యచరణ తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు ఐకమత్యంగా ఉండి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి గ్రామాభివృద్ధికి బాటలు వేసుకోవాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలను రామకృష్ణ దృష్టికి తీసుకువస్తూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ గత 25 సంవత్సరాల నుంచి నిర్మాణానికి నోచుకోలేదని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, తాగునీటి సమస్య, రోడ్లపరిస్థితి,స్మశానవాటికల అభివృద్ధిలేమి, ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు కాలేదని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరారు. జనసేన టిడిపికూటమికి తపసిపూడి గ్రామం మద్దతుగా నిలుస్తుందని రానున్న ఎన్నికల్లో ఈ గ్రామం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తామని గ్రామ ప్రజలు తెలియజేశారు. గ్రామప్రజల సమస్యలపై స్పందించిన బండి రామకృష్ణ రానున్న జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వమని ఇది ప్రజా ప్రభుత్వమని గ్రామంలో సమస్యలన్నిటికీ దశలవారీగా పరిష్కరిస్తూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాబోయే ప్రభుత్వంలో సహకారం అందిస్తామని గ్రామస్తులకు బండి రామకృష్ణ హామీ ఇచ్చారు. తపసిపూడిగ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపినాయకులు మెండు భానుమూర్తి, గమ్మిడి గరటరాజు, శ్రీపతివాకలరావు, శ్రీపతి నాంచారయ్య పాతపాటినాగరాజు, దింటకుర్తి వెంకటేశ్వరరావు, గోవిందు నాగేశ్వరరావు, గల్లాతిమోతి, గద్దంరాజు, వంపుగడవల చౌదరి, కర్రరామకృష్ణ, ఉడుములబుజ్జి, మోకారవి, కునపూరెడ్డిప్రసాద్, గ్రామ జనసేన టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభోత్సవం

**వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు జడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి శ్రీనివాసరావు, ఎంపీపీ కొలుసు రమాదేవి తిరుపతిరావు, వైస్ ఎంపీపీలు కొలికపోగు వెంకటేశ్వర్లు, కాటేపల్లి రామలక్ష్మి, సర్పంచ్ భూక్య సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, గాదెల రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రంగిశెట్టి ముక్తేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, పిఈటి మార్కపుడి బాబురావు చేతుల మీదగా ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు విశేష స్పందన వచ్చిందన్నారు ఆటల పోటీలు వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెంపుతాయని ఆమె అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా మన రాష్ట్రంలో ఇంతటి మహత్తరమైన కార్యక్రమం చేపట్టటం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఈ ఆటల పోటీలను ప్రోత్సహించింది అని అన్నారు. అనంతరం ఎంపిపి రమాదేవి మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర ఆటల పోటీల్లో ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి తద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంచి పేరు తీసుకురావాలనే ఆమె ఆకాంక్షించారు. కొన్ని కోట్ల రూపాయలు నిధులను ఆడుదాం ఆంధ్ర ఆటల



పోటీలకు కేటాయించి ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి క్రీడాకారునిగా తీర్చిదిద్దటమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా ఆడి గెలుపొందాలన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ఆటల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు మంచి ఓర్పుతో, సహనంతో ఆడి గెలుపొందాలి అని అన్నారు. మనం ఆడే ఆటల్లో ప్రత్యర్థుల సైతం అభినంధించేల ఆడి విజయం సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, క్రీడాకారులు, వివిధ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల దీక్షకు మద్దతు తెలిపిన జనసేన పాపారావు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలకు రాష్ట్ర సర్పంచ్ లు సంఘం అధ్యక్షులు,జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు చిలకలపూడి పాపారావు బుధవారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సమ్మె చేస్తున్న వారికి ఖర్చులు నిమిత్తం రూ 15 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దుచేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య, పూషడపు రత్న గోపాల్,జనసైనికులు తోట మురళి, బచ్చు శ్రీహరి, మత్తి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలుపగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి ఆదిశేషు, ధోనే సహదేవుడు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్లు ఆవిష్కరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లు బుధవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు హాజరై ఆ మహానేతను స్మరించుకోవాల్సిందిగా కోరారు అంబేద్కర్ విగ్రహావిష్కరణ దేశంలోనే అరుదైన సంఘటనని ఈ కార్యక్రమానికి తరలి రావలసిందిగా బసవయ్య కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీ రాజ్, రైతు విభాగం జిల్లా నాయకులు సామర్ల రాముడు, కొండవీటి మురళి, సింహాద్రి లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కి జగన్ రెడ్డిని సాగనంపండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రామన్న ఎన్నికల్లో బట్టన్ నొక్కి జగన్ రెడ్డిని సాగనంపాలని తెలుగుదేశం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం పిలుపు ఇచ్చారు.పంచాయతీ పరిధిలోని లోని ఒకటో వార్డు, సింహాద్రి కాలనీ, మండలి నగర్ లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి, జనసేన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మినీ మేనిఫెస్టో హామీలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వెంకట్రాం మాట్లాడుతూ వ్యవస్థలను విధ్వంసం చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించింది ఏమీ లేదన్నారు ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం అంటూ పిలుపునిచ్చారు అభివృద్ధి బాంధవుడు చంద్రబాబును గెలిపించుకుందామని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ నాయకులు బండే రాఘవ,అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ మండలి రామ్మోహన్రావు లుక్కా శ్రీనివాసరావు ఎలవర్తి చిన్న బర్మా శ్రీనివాసరావు తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన ఆశయం ఉన్నవారికి లక్ష్యం చేరటం కష్టమేమి కాదు



గన్నవరం, జనవరి 9, మేజర్ న్యూస్ : ఉన్నతమైన ఆశయం ఉన్నవారికి లక్ష్యం చేరటం పెద్ద కష్టమేమి కాదని నిరూపించిన వ్యక్తి సంకాబత్తుల వెంకట్ అని డీఎస్పీ నాదెండ్ల.బి.యమ్ మురళీకృష్ణ అన్నారు. గన్నవరం ప్రాంతంలో ఈ సమాజానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆయన అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రాన్ని బుధవారం మురళీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు,వితంతువులకు, విద్యార్థులకు ముఖ్యంగా దివ్యాంగులకు చేస్తున్న సేవలు అద్భుతమని ఇలాంటి సంస్థలను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని ఆయన అన్నారు. దివ్యాంగుల గురించి మన ప్రాంతంలో ప్రత్యేకంగా స్పందన లాంటి పాఠశాల ఏర్పాటు చేసి వారికి ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు అందించడం చాలా గొప్ప సేవని, స్పందన సంస్థ కు అండగా ఉంటామని మురళీకృష్ణ తెలిపారు. సామాజిక బాధ్యత తో ఈ సమాజానికి అద్భుతమైన సేవలు అందిస్తూ ప్రజలు మన్ననలు పొందారని మురళీకృష్ణ లాంటి వారు అత్యంత ఈ వ్యవస్థకు ఎంతో అవసరమని వెంకట్ అన్నారు. స్పందన మానసిక వికాస కేంద్రం నకు సంబంధించిన కొన్ని విషయాలను డీఎస్పీ దృష్టికి వెంకట్ తీసుకెళ్లారు. తప్పకుండా పరిష్కారం చేస్తానని మురళీకృష్ణ హామీ ఇచ్చారు. డీఎస్పీ మురళీకృష్ణ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, సెక్రటరీ సంకాబత్తుల వెంకట్, రజిత వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.



## అంగన్వాడీల దీక్షకు శ్రీరామ్ తాతయ్య సంఘీభావం

నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్డీఓ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 30 రోజులుగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో భాగంగా నిరసన శిబిరాన్ని టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించి వాళ్ల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. ఈ సంధర్భంగా తాతయ్య మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అంగన్వాడీ సిబ్బంది పై ఎస్మాస్త్రం ప్రయోగం జగన్ మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఎస్మా ప్రయోగించాల్సినంత తప్పు అంగన్వాడీలు ఏం చేశారని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డీ జీతం పెంచమని అంగన్వాడీలు కోరడం జగన్‌రెడ్డికి నేరంలా కనిపిస్తోందా అని ప్రశ్నించారు. అంగన్వాడీల సమ్మెకు టీడీపీ సంపూర్ణ మద్దతు ఇస్తోందన్నారు. అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు మన్నె కళావతి, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, అయిలపోగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకి కదలిరావాలి



నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని పటిష్టమైన ప్రజాస్వామిక దేశంగా రూపొందించే ఆలోచనతో.. రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్.. స్త్రీలు, బడుగు, బలహీన వర్గాల వారు రాష్ట్రంలో దళిత, బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారంలో భాగం చేస్తూ ఉప ముఖ్యమంత్రిగా, మంత్రి పదవులలో, రాజ్యాంగబద్ధ పదవులలో, నామినేటెడ్ పదవులలో 60% శాతానికి పైబడి వారికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. విజయవాడలో అంబేద్కర్ జీవిత చరిత్రను తెలిపే అంబేద్కర్ స్మృతి వనాన్ని.. 400 కోట్ల ఖర్చుతో.. రాష్ట్రానికి తలమానికంగా నిలిచేలా.. అంబేద్కర్ ఖ్యాతి, కీర్తి మరింత తేజరిల్లేలా చేసిన మహోన్నత ముఖ్యమంత్రి వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి ఈ నెల 19న ప్రతి ప్రజాప్రతినిధి విజయవాడకు కదలాలి. అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం మన బాధ్యతగా గుర్తెరగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 25వ డివిజన్, 11వ డివిజన్ లో నిర్వహించిన రెండో విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆమె పలురకాల వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి జెసిఎ మండల కన్వీనర్ గూడవల్లి నాగరాజు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## మోకాళ్ళ దండ పై మున్సిపల్ కార్మికులు నిరసన

నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె 16వ రోజు నందిగామలో కొనసాగుతుంది. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తుంది తప్ప పరిష్కరించట్లేదు తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్ళ దండ పై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నందిగామ కమిటీ కార్యదర్శి దసరపుసైదా,సలికేటి నరేష్, మాణిక్యం, పిచ్చియ్య, నాగరాజు, రూత్తమ్మ, బేబీ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం కూరగాయల పంపిణీ



నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో బుధవారం నందిగామ మండలం లచ్చపాలెం గ్రామంలో వృద్ధాశ్రమంలో దివి పార్ధసారధి జ్ఞాపకార్థం. వారి కుమారుడు దివి శశి కృష్ణ సౌజన్యంతో బియ్యము కూరగాయల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు ఉడత శ్రీధర్. ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. సీతారామయ్య మాట్లాడుతూ సమాజంలో చూసినట్లయితే కాస్త పెద్దవాళ్లు కాగానే వాళ్లని పట్టించుకోకుండా వృద్ధాశ్రమాలలో వదిలి వెళుతున్నారు. ఈ తరుణంలో ఆశ్రమాలకి ఏదో ఒక రకంగా సహాయం చేయాలని ముందుకు రావాలని కోరారు.

## నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఈ నెల 12 శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు కన్యకా పరమేశ్వరి గుడి వద్ద గల వాసవి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం జరుగుతుందని వత్సవాయి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రేగండ్ల వెంకట్రామయ్య తెలిపారు. కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి జనసేన పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల కమిటీలు, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ లు వీరమహిళలు పార్టీ శ్రేణులు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరుచున్నానన్నారు.

## కాపా నరసింహారావుకు తంగిరాల సౌమ్య నివాళులు



నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: జుజ్జూరు గ్రామంలో బుధవారం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా రాంబాబు తండ్రి మృతి చెందడంతో స్థానిక తెదేపా నేతలతో కలిసి నరసింహారావు పార్థివ దేహాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించాలి

గన్నవరం, జనవరి 9, మేజర్ న్యూస్ : గన్నవరం పంచాయతీలో చెత్త సేకరణ సక్రమంగా చేయడం లేదని, చెత్త పోయడానికి స్థలం లేకపోవడమే దానికి కారణమని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్ కు రెండు ఎకరాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పట్టణ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, మిరప నాగేశ్వరరావు, గుండె మెడ ఉదయభాస్కరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పది రోజులుగా చెత్తను ఎక్కడ పడేయాలో తెలియక గన్నవరం పంచాయతీ జనాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెత్త డంపింగ్ యార్డ్ కేటాయింపుకు జిల్లా అధికారులు సైతం పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త సేకరించడంలో అధికారులు పేదల పేటలను విస్మరించడం సరి కాదని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో 70 మంది పారిశుద్ధ్య కార్మికులున్నారని, పట్టణంలో 20 వార్డులు ఉండగా రోజుకు 7 ట్రాక్టర్ల చెత్త సేకరిస్తున్నారని తెలిపారు. ఈ చెత్తను గొల్లనపల్లి పరిధిలో ఉన్న వారి గోతుల్లో పోయడానికి అనుమతి ఇచ్చినా స్థానికులు వ్యతిరేకించడంతో పరిస్థితి రివర్స్ అయిందన్నారు. ఆగిరిపల్లి రోడ్డు లో పోస్తే ఊరుకోమని రైతులు అడ్డం తిరుగుతున్నారని ఈ నేపథ్యంలో పరిశుద్ధ కార్మికులు చెత్తను రోడ్ల పక్కన వేసి తగలబెడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ చెత్త డంపింగ్ కు గొల్లనపల్లి ఏరియాలో ఆర్ఎస్ నెంబర్ 88 లో 2.5 ఎకరాల స్థలం కేటాయిస్తూ గతంలో ఉత్తర్వులు ఇచ్చారు. కానీ రెవెన్యూ అధికారులు స్థలం చూపించడానికి ముందుకు రావడం లేదనీ దీనికి తోడు గొల్లనపల్లి గ్రామస్తులు గన్నవరం చెత్త మా ఏరియాకి తీసుకురావద్దని అడ్డం తిరిగారని పేర్కొన్నారు. దీంతో చెత్త డంపింగ్ పెద్ద సమస్యగా మారిపోయిందని పేర్కొన్నారు. గొల్లనపల్లి లో చెత్త వెయ్యొద్దని తీసుకురావద్దని అడ్డం తిరిగారు. దీంతో చెత్త డంపింగ్ పెద్ద సమస్యగా మారిపోయింది. 25వేల మంది జనాభా ఉన్న గన్నవరం పట్టణంలో చెత్త డంపింగ్ కు స్థలం లేకపోవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రెండు రోజులకు, మూడు రోజులకు ఒకసారి చెత్తను పోగేస్తున్న పరిస్థితి ఉందన్నారు. చెత్తను పారవేయడానికి స్థలం లేదని అందుకే చెత్తను తీసుకువెళ్లడం లేదని సిబ్బంది చెప్తున్నారన్నారు. ఎమ్మార్వో కార్యాలయం గోడ పక్కన చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి పక్కనే చెత్తకుప్పలు వేసి నిప్పు పెడుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డులో, బుద్ధవరం రోడ్డులో, ముస్లిం పేట ఏరియాలో చెత్తను తగలబెడుతున్నారు. ఆగిరిపల్లి రోడ్డులో పెద్ద గొయ్యి చేసి దాంట్లో చెత్త వేసి నిప్పు పెట్టడంతో విపరీతంగా పొగ కమ్ముతోంది. ఇలాగైతే చెత్తను పారవేయడానికి స్థలం లేక ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి మురుగు కంపు కొడుతుందని, రోగాలు వ్యాపిస్తాయని జనం ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మీటింగ్ హాలులో కె.వి రమణమూర్తి సెక్రటరీ, డిఎల్ఎస్ఏ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీత భాయి అనుమతితో సిహెచ్ ముసలయ్య చీఫ్ లీగల్ ఎయిడెడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ ప్రాజూచీణు (ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, 1994) మీద జిల్లాలో ఉన్న 18 పీహెచ్సీ ఎంఓఎస్ సూపర్వైజర్స్, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్ఎంఎస్ కు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరం. స్కానింగ్ అనేది పిండం యొక్క అభివృద్ధి, పెరుగుదలలో ఏమైనా డిఫెక్ట్స్ ఉన్నవి ఏమో అని తెలుసుకొనుటకు మాత్రమే ఉపయోగించవలెను అని తెలియజేశారు. ఆడ మగ సమానమే, తల్లి ఆడబిడ్డకు శత్రువు కాకూడదు, బిడ్డకి తల్లి కడుపులో ఉండగానే పిసిపి ఎన్ డి టి చట్టం ద్వారా ఆడబిడ్డకు రక్షణ కల్పిస్తుంది. ఈ చట్ట ప్రకారం పుట్టబోయేది ఆడబిడ్డ లేక మగ బిడ్డ అని అడగకండి అది చట్టరీత్యా నేరం లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వైద్యునికి చట్ట ప్రకారం మొదటి తప్పుకు మూడు సంవత్సరముల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా తో పాటు భారత వైద్యమండలిలో వారి వైద్య ధ్రువీకరణ పత్రము 5 సంవత్సరాల వరకు తొలగించబడుతుంది. తదుపరి లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానాలతో పాటు భారత వైద్యమండలిలో వారి వైద్య ధ్రువీకరణ పత్రము శాశ్వతముగా తొలగించబడుతుంది. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేయమని అడిగినా ప్రోత్సహించిన మొదటి తప్పుకు చట్టప్రకారం మూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు 50 వేలు జరిమానా, తదుపరి ఉల్లంఘనకు పాల్పడినట్లయితే ఐదు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్ష చేసిన వారు, చేయించుకున్న వారు,, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులే. లింగ నిర్ధారణ పరిక్షలు చట్ట రీత్య నేరం ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ప్లానింగ్ ఎస్ ఓ, ఆనంద్, హెల్త్ ఎడ్యుకేటర్, బి.రాజేంద్రకుమార్ లీగల్ కన్సల్టెంట్ పి. మస్తానమ్మ పాల్గొన్నారు.



## మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు గుడివాడ రూరల్ మండలంలోని మోటూరు జెడ్పీ ఉన్నత పాటశాలలో ఎంపీపీ గద్దె పుష్ప రాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల వారీగా జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ప్రస్తుతం మండల స్థాయి పోటీలకు ఆడించడం జరుగుతుంద న్నారు. ఇక్కడ మండల స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి అలాగే రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా కబాడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, డీఎల్డిఓ కీ సుబ్బారావు, ఎంపిడివో వెంకటరమణ, ఇతర ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం



**హనుమాన్ జంక్షన్, జనవరి 10, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, పాత్రికేయ వృత్తిలో నైతిక విలువలు, స్వీయ నియంత్రణ చాలా ముఖ్య మని ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. హనుమాన్ జంక్షన్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో వరుసగా రెండో ఏడాది పాత్రికేయులకు ఉచి త ప్రమాద భీమా సదుపాయాన్ని పుట్టగుంట కల్పించారు. తన సొంత నిధులతో ఒక్కో జర్నలిస్ట్ కు రూ.15 లక్షల ప్రమాద భీమా నమోదు పత్రాలను బుధవారం ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో భా గంగా నిత్యం తిరుగుతూ ఉండే రిపోర్టర్లకు ప్రమాద భీమా అత్యంత అవసరమని పుట్టగుంట చెప్పారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. జర్నలిస్టులు బాధ్యతతో వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పుట్టగుంట సతీష్ కుమార్ కోరారు. గత 30 సంవత్సరాలుగా హనుమాన్ జంక్షన్ విలేకరులతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఎప్పటికీ అది కొనసాగుతుందని చెప్పారు. హనుమాన్ జంక్షన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు తాడి రంగారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించడంతో పాటుగా, ఆపద సమయంలో వారికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడుతున్న పారిశ్రామికవేత్త, సొసైటీ గౌరవాధ్యక్షులు పుట్టగుంట సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, కోశాధికారి అచ్యుతరావు, సభ్యులు రాజా, శ్రీనివాస ఫణీంద్ర, మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, కొమ్మూరి పవన్ కుమార్, కాలి కిరణ్, నూకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ తమ్మినేని వెంకటయ్య సేవలు మరువలేనివి



**వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్ :** మండలంలో పొలంపల్లి గ్రామంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ తమ్మినేని వెంకటయ్య 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని రమేష్ అధ్యక్షతన ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.సిపిఎం నాయకులు మాట్లాడుతూ రైతు సంఘం పోరాటంలో తమ్మినేని వెంకటయ్య సేవలు మరువలేని అని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మన్నెపూడి చంద్రశేఖర్ అన్నారు.అనంతరం గ్రామ సెంటర్లో సిపిఎం పార్టీ జెండాను మండపూడి రామచంద్రయ్య ఎగరవేశారు. స్థూపాల వద్ద పార్టీ జెండాను తమ్మినేని రమేష్ ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ పోలంపల్లి గ్రామ అభివృద్ధి కి తోడ్పడిన వ్యక్తి తమ్మినేని వెంకటయ్యని అన్నారు. ఆయన ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా, ఎంపీటీసీగా, పని చేశారని అన్నారు. సాగర్ నీటి కోసం పోరాడిన వ్యక్తి వెంకటయ్యని పేర్కొన్నారు. ఆయన రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.22 సంవత్సరాల నుండి వెంకటయ్య వర్ధంతి జరుపుకుంటున్నామంటే పేదల రాజ్యం కష్టజీవుల కాలం పోవాలని కోరుకునేది ఒక సిపిఎం పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడేది సిపిఎం పార్టీ అని కొనియాడారు. గ్రామంలో ఎర్ర జెండాను అంతం చేయటం ఎవరి తరం కాదని హెచ్చరించారు. నియోజవర్గ స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు నెల రోజుల నుండి ధర్నాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పోవాలని ఎన్డీఏ ప్రభుత్వం రావాలని కోరారు. గత సంవత్సరంలో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతే రైతాంగం తరుపున ఒక సిపిఎం పార్టీ పోరాడి వారికి నష్టపరిహారం ఇప్పించిన ఘనత సిపిఎం పార్టీదే అన్నారు. రైతు సంఘం నాయకులు తమ్మినేని రాంబాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తామని అన్నారు. గ్రామంలో మరల సిపిఎం పాలన రావాలి అని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడేది ఒక మన పార్టీ యే అని ఆయన అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు అధికార పార్టీ పై విసిగి వేశారని ఆయన దుయబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కనకయ్య, కోసూరి కృష్ణ, పెంటి కోటేశ్వరరావు, మల్లి ఖార్జునరావు, బోతరాజు కోటయ్య, జయరాజు, రాయల వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## 12న జిల్లా స్థాయి సమావేశం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 19వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ నేపధ్యంలో భాగంగా సామాజిక న్యాయం అంశం పై నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్‌హాలులో ఈ నెల 12వ తేదీన జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సమతా సంకల్పం (జన భగీదరి)లో భాగంగా ఈ నెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానంలో డా.బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరిస్తున్నారని కలెక్టర్ వివ రించారు. ఇందులో భాగంగా ఈ నెల 12వ తేది ఉదయం 9 గంటలకు ఛాయాచిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరం నిర్వహిం చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, ఎన్‌జివో సంఘాల ప్రతిని ధులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, మేధావులు, న్యా యవాదులు విరివిగా పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని కోరారు.

## రేపే జనసేన జన చైతన్య ర్యాలీ




**నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్:** జన చైతన్య ర్యాలీ ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ల పల్లి రమాదేవి పిలుపునిచ్చారు. జన చైతన్య యాత్ర పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు. కంచికచర్ల మండలం పరిటాల అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి నుంచి అనాసాగరం వరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపిన తెలిపారు.జనవరి 12 తేదీ వివేకానంద జయంతి, నేషనల్ యూత్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతి సంవత్స రం వివేకానంద జయంతి ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, తాను నందిగామ ఇన్చార్జిగా వచ్చిన తర్వాత చేపట్టబోయే ర్యాలీ ఇదని రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోన జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనలో జర్నలిస్టులదే కీలకపాత్ర



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎంపీపీ కార్యలయంలో జి.కొండూరు మం డల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ఆధ్వర్యంలో పా త్రికేయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. పాత్రికేయులను శాలు వాతో సత్కరించి,మెమోంటో అందజేశారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరు పతమ్మ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎన లేనిదన్నారు. జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించడం వల్లనే అభివృద్ధి లో కానీ ప్రజా సమస్యల పరిష్కారంలో కానీ ఎటువంటి ఆటంకాలు లేకుం డా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనురా ధ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పలు పత్రికల ప్రతినిధులు బట్టపర్తి రాజు, పజ్జూరు నాగరాజు, పల్లా వెంకటరత్నం, షేక్ బాబు, వేమిరెడ్డి రామకృష్ణారెడ్డితో పాటు సూర్య ప్రతినిధి బేతపూడి నర్సయ్య పాల్గొన్నారు.

## 11 నుంచి జాతీయ స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ 2 వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఈనెల 11 నుంచి 15వరకు జాతీయ స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలను లింగవరంలోని కొడాలి కన్వెన్షన్ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు వైసీపీ పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను తెలిపారు. వైసీపీ నాయకులు ఈ విషయమై బుధవారం సమావేశం ఏర్పాటుచేసి వివరాలు తెలియజేశారు. ఏటా మాదిరిగానే ఈఏడాది కూడా ఎమ్మెల్యే కొడాలి నాని, అతని తమ్ముడు చిన్ని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు నాయకులు మండలి హనుమంతరావు, పాలడుగు రాంప్రసాద్ తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంకితల అజేయప్రసాద్, అల్లం రామ్మోహన్, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలతో చలగాటం




**గుడివాడ, మేజర్ న్యూస్:** వ్యవస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేసి ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని గుడివాడ టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము ద్వజమెత్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గుడ్లవల్లేరు మండలం చిత్రం, పెంజెంద్ర గ్రామాల్లో గడపగడపకూ బుధవారం పర్యటించి టీడీపీని గెలిపిస్తే బాబు ష్యూరిటి భవిషత్ గ్యారంటీ కింద అమలుచేసే సంక్షేమ పథకాలను తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, వైసీపి నాయకులు దోపిడీ దొంగల్లా మారి ప్రజలను దిచుకుతింటున్నట్టు చెప్పారు. కొడాలి నాని గడ్డం గ్యాంగ్ దోపిడీకి గుడివాడ నియోజక వర్గ ప్రజలు నానాయిక్కట్లు పడుతున్నట్టు ఆరోపించారు. కొడాలి నాని ఎన్నికల సమయంలో తప్ప గెలిసిన తరువాత గ్రామాలలో పర్యటించిన దాఖలాలు లేవని మాజీ మంత్రి పిన్నమనేని ఆగ్రహించారు. జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ వైసీపీని ఓడించి 20ఏళ్ళుగా కొడాలి నాని రూపంలో గుడివాడకు పట్టిన దరిదాన్ని వదిలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అద్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, జిల్లా సెక్రెటరీ పేర్ని జగన్, సందు పవన్, టీడీపీ నాయకులు పోలవరపు వెంకట్రావు, జంగం మోహనరావు, బొప్పన శివప్రసాద్, రామారావు, పొట్లూరి రవికుమార్, పిచ్చేశ్వరరావు, తోట మల్లి, ఈడే మోహన్, నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు కాకరాల సురేష్, చిత్రం గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లా వెంకట రామారావు, పాగోలు శ్యాంబాబు, ఉద్దగిరి శింగబాబు, పేటేటి అర్జునరావు, ఉద్దగిరి హనుమంతరావు, పాగొలు హరీష్, జనసేన నాయకులు నల్లజేరు లక్ష్మీ శ్రీనివాస్, బొప్పా సత్యన్నారాయణ, పెంజంద్ర గ్రామ టీడీపీ అధ్యక్షులు శివ సయ్యద్ సుభానీ, జఫర్ ఉల్లా ఖాన్ రేమల్లి పెంటయ్య, జక్కుల బాల కోటేశ్వరరావు, సభాన్ ఖాన్ ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు రైతులకు మైలవరం పిఎసిఎస్ రుణమేళాలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రుణాలను పంపిణీ చేశారు. మొత్తం 42 మంది రైతులకు రూ. 2,02,55,000ల వివిధ రకాల రుణాలను రైతు సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీ టర్నోవర్ గురించి వివరాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఎక్కడ లేని విధంగా రైతులకు ఉచిత పంటల బీమా సౌకర్యాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతులకు ఉచిత విద్యుత్తు, ఇన్పుట్ సబ్సిడీ తదితర పథకాల వల్ల రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. సిమెంట్ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన మైలవరం పట్టణంలో మూడో సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మైలవరం పట్టణంలో ఐదవ సచివాలయం పరిధిలో రూ.26 లక్షల గడపగడపకు మన ప్రభుత్వం, మండల పరిషత్తు నిధులతో నిర్మించిన రెండు చోట్ల సిమెంట్ రహదారులను ప్రారంభించారు. సాధ్యమైనంత వరకు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటముక్కలలో సచివాలయం, ఆర్.బీ.కె భవనాల ప్రారంభం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కుంటముక్కల గ్రామంలో రూ.43.6 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కుంటముక్కల గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయం రైతు భరోసా కేంద్రం భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా ఎన్నో రకాల సేవలు గ్రామంలోనే లభిస్తాయన్నారు. రైతుల కోసం వారి కష్టాలను గుర్తించి ప్రత్యేకంగా రైతుభరోసా కేంద్రాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు ఈక్రాప్ బుకింగ్ తదితర సేవలు అన్ని ఇక్కడ లభ్యమవుతాయని వెల్లడించారు. వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటి నిర్మాణానికి 32 సెంట్ల స్థలాన్ని వితరణ గావించిన వైసీపీ నాయకులు పాటిబండ్ల మధును ప్రత్యేకంగా శాలువా కప్పి సత్కరించి అభినందించారు. జాతీయ రహదారి నుంచి కుంటముక్కల గ్రామానికి వచ్చే రోడ్డుకు నిధులు మంజూరుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మైలవరంలో కోర్టు భవన సముదాయ నిర్మాణానికి నిధులకు, గడ్డమణుగు-మునగపాడు బైపాస్ రహదారి అభివృద్ధికి ఇప్పటికే ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని వ్యాఖ్యలను ఖండించిన తంగిరాల సౌమ్య



నందిగామ, జనవరి 10, మేజర్ న్యూస్: పట్టణం కాకాని నగర్‌లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బుధవారం నాడు వారి కార్యాలయంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సౌమ్య ప్రకటన ద్వారా తెలుపుతూ మీ వ్యక్తిగత స్వార్థంతో గత నాలుగు సంవత్సరాలుగా నందిగామ నియోజకవర్గంలో మీ ప్రవర్తనతో నియోజకవర్గ కార్యకర్తలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో చంద్రబాబు మీద రాళ్ళు వేయించిన మొండితోక బ్రదర్స్ ను పదే పదే పొగడడం ద్వారా తెదేపా కార్యకర్తలను మానసికంగా ఇబ్బంది పెట్టారు.కొండలను,గుట్టలను దోచేసిన నేతలు మీ దృష్టిలో నిజాయితీపరులైతే క్రమశిక్షణ కలిగిన పార్టీలో పనిచేసే తెలుగుదేశం పార్టీ కార్యకర్త మీ దృష్టిలో ఏంటో మీరే చెప్పాలి.తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎక్కడ కూడా అధిష్టానం నిర్ణయాన్ని అధినేత నిర్ణయాన్ని దాటకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగామే తప్ప ఎక్కడా అసహనాన్ని ప్రదర్శించలేదు.ఈ రోజుతో అవినీతిపరులైన అధికార పార్టీ నేతలతో మీకున్న అనుబంధం గుట్టు రట్టయింది.పార్టీ మారిన వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు మిమ్మల్ని మీ వ్యక్తిత్వాన్ని మరింత దిగజార్చాయి.రాబోయే రోజుల్లో ఇలాంటి వ్యాఖ్యలు మా అధినాయకుడు మీద మా లోకేష్ మీద చేస్తే సహించేది లేదు అన్నారు.

## ఉత్సాహంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం



గన్నవరం, జనవరి 9, మేజర్ న్యూస్. ఆత్కూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1984-85 వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆత్కూరు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జరిగింది. 39 సంవత్సరాల తరువాత తొలిసారి కలుసుకున్న వీరు ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు శేషు కుమారి, సైన్స్ ఉపాధ్యాయులు పాగోలు వెంకటేశ్వరరావులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 50 మంది అప్పటి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అర్ వి జగన్నాథ్, వి.వి భరత కుమారి, ఇ.రంగాజీ, కందగడ్డల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా కలిగిన క్రీడాకారులకు సరైన అవకాశం



**గన్నవరం, జనవరి 9, మేజర్ న్యూస్ :** సత్తా కలిగిన క్రీడాకారులకు సరైన అవకాశం ఆడుదాం ఆంధ్ర అని గన్నవరం యం.పి.పి అనగాని రవి అన్నారు. బుధవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో ప్రారంభమైన మండల స్థాయి ఆడుదాం అంధ్రా క్రీడలను ముఖ్య అతిథి గా ప్రారంభించి అనంతరం మాట్లాడారు. సభకు గన్నవరం యం.పి. డి. ఓ ఇ. సత్యకుమార్ అధ్యక్షత వహించారు. అనగాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా గన్నవరం ఆడుదాం అంధ్రా మండల క్రీడలకు దాతల సహకారంతో 75వేల రూపాయల నగదు బహుమతులను విజేతలకు అందిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం శాసన సభ్యులు వల్ల భనేని వంశీ మోహన్ ఎంతో మంది నిరుపేద ప్రతిభ గల క్రీడాకారులకు ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించినట్లు రవి తెలిపారు. ఎవరైతే గ్రామీణ ప్రాంత నైపుణ్యం గల క్రీడాకారుల ప్రతిభ కనుమరుగై పోకూడదనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం అంధ్రా క్రీడా పోటీలు ప్రకటించించినట్లు ఆయన తెలిపారు. గన్నవరం మండల క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తొలి రోజు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్ మొదటి విడత పూర్తి అయినట్లు తెలిపారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జడ్.పి కో ఆప్షన్ సభ్యులు యం.డి గౌసాని, లు మాట్లాడుతూ పల్లెల్లోనె నిజమైన క్రీడా ప్రతిభ ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైస్తవ వై.సి. పి అధ్యక్షులు పో లిమేట్ల జయరాజు, ఈ ఓ పి ఆర్ డి వెంకటేశ్వరమ్మ, గన్నవరం గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, గన్నవరం మండల విద్యా శాఖధికారులు రవి కుమార్, కమల, ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని, కె.వి.ఆర్ కిషోర్ తదితరులు హాజరైనారు. క్రీడాకారులకు ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు నాగరాజు తెలిపారు.

## మంత్రి గోవర్ధనరెడ్డికి ఘనస్వాగతం



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వెలగలేరు గ్రామంలో రూ.10.91ల వ్యయంతో నిర్మించిన గోదాముల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం విచ్చేసిన ఏపీ వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డికి ఘనస్వాగతం లభించింది. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, రైతులు, స్థానిక వైసిపి నాయకులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే వసంత...మంత్రిని శాలువా కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ప్రహరిగోడ నిర్మాణానికి, ఓపెన్ ప్లాట్ ఫామ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మంత్రిని, ఎమ్మెల్యే వసంతను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ఏ.ఎం.సి చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి గజామాలతో ఘనంగా సత్కరించారు.వెలగలేరు, జి.కొండూరు మండల పరిసర ప్రాంత రైతులకు 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన గోదాముల వల్ల ఎంతో ఉపయోగకరమని రైతు సోదరులు పేర్కొన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషితో తమ చిరకాల స్వప్నం సాకారం అయిందని అన్నారు. ఈ ప్రాంత దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చూపుతున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా నరికిన చెట్లుకి బహిరంగ వేలం



**వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏళ్ళతరబడి ఉన్న వేపచెట్లను ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు, ఫోర్ వే ట్రాక్ కు అడ్డం వస్తుంది అనే సాకుతో ఎలాంటి అనుమతులు లేకుండా 5 వేప చెట్లును నరికిన విషయం విధితమే. ఆ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, పాఠశాల అభివృద్ధి కమిటీ అడ్డుకోవడం వల్ల అ కలప పాఠశాలలో ఉండి పోయిన విషయం తెలిసిదే. జిల్లా పరిషత్ సొరవతో తల్లిదండ్రులు కమిటీ తీర్మానంతో ఆ కలపను బహిరంగ వేలం వేయాలని తీర్మానించడం జరిగింది అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నరికిన అ చెట్ల కలపను అధికారుల సూచనలు మేరకు 17.01.2024 మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం జరుగుతుంది అని తెలిపారు. ఈ వేలం పాటలో 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పాట పాడుకోవచ్చు అని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు.